


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,23 మే 2025

8 పేజీలు


## ఘనంగా టీడీపీ కాకినాడ జిల్లా

# మహానాడు

- ఆకట్టుకున్న పలువురి ప్రసంగాలు
- కార్యకర్తలకు ఆర్థిక భరోసా కల్పించాలి
- 10 లక్షల కోట్ల అప్పుకి వడ్డీలు కడుతున్నాం





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

టీడీపీ నిర్వహించిన కాకినాడ జిల్లా మహానాడు – 2025 విజయవంతం అయింది. ఈ మహానాడులో పలువురునాయకులు చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.గురువారం కాకినాడలోని గోదావరి కళాక్షేత్రంలో నిర్వహించిన కాకినాడజిల్లా టీడీపీ – 2025 మహానాడును ముందుగా టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పహల్గాం ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పౌరులకు ఘన నివాళి అర్పించారు. అలాగే టీడీపీ జెండా మోసి అశువులు బాసిన కార్యకర్తలకు, దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు కొంత సేపు మౌనం పాటించారు. మహానాడు కార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యేలు జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ),వరుపులసత్యప్రభ,వనమాడి వెంకటేశ్వర రావు(కొండబాబు),నిమ్మకాయలు చినరాజప్పలతో పాటు ఇన్చార్జిలు, ప్రముఖులుగా వ్యవహరిస్తున్న వారు ఆయా నియోజ వర్గంలలో ఉన్న సమస్యలను లేవనెత్తారు.వారిలో ముఖ్యంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేసిన ప్రసంగంకార్యకర్తలను ఆకట్టుకుంది.రాజకీయం తీర్మానం పై మాట్లాడారు.కార్యకర్తలకు ప్రజలు నుండి దోచుకోకుండా వారికి ఆర్థికస్థితికల్పించి ఆదుకోవాలన్నారు. అలాగే కాకినాడ జిల్లాలో తెలుగుదేశం పరిస్థితి బాగోలేదని పదవులు ఒకే పార్టీకి కట్టబెట్టడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మిత్రధర్మం పాటిస్తూనే టీడీపీ కార్యకర్తలకు నిష్పత్తిగా న్యాయం చేయాలని నెహ్రూ సూచించారు. కాకినాడ జిల్లాలో గతంలో జిల్లాలో 21 మంది ఎమ్మెల్యేలు ఉండేవారని తామంతా సమిష్టి నిర్ణయాలను తీసుకొనిరాష్ట్రస్థాయిలో తెలియజేసేవారన్నారు. అందుకు దానికి ప్రతిస్పందన వచ్చి జిల్లా అభివృద్ధికి బాసటగా ఉండేదన్నారు. ప్రస్తుతం ఉన్న కాకినాడ జిల్లాలోని ఏడుగురు ఎమ్మెల్యేల మధ్య సమన్వ యం కొరవడిందని జిల్లాపై అభివృద్ధి నిమిత్తం కూర్చొని చర్చించుకున్న సంఘటన లేదన్నారు. కాకినాడలో సెజ్‌ను 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారని అందులో ఎటువంటి పరిశ్రమలు రాకపోవడం తో యువత, నిరుద్యోగులునిరాశలోఉన్నారన్నారు.కడపలోనిర్వహించేరాష్ట్ర మహానాడు తర్వాత అయినా తామంతా జిల్లా అభివృద్ధిపై సమీక్షించేందుకు నిర్ణయం తీసుకుంటామన్నారు. గతంలో సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు సమస్య వస్తే తమ

- తరువాయి 2లో..



## యోగాంధ్రప్రదేశ్‌గా
# తీర్చిదిద్దటమే లక్ష్యం

- -జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు ప్రత్యేక యోగా అవగాహన కార్యక్రమాలు
- -మే 29వ తేదీన సెంట్రల్ జైల్లో రాష్ట్రస్థాయి కార్యక్రమం
- -సీఎం యోగా సాధన ఆదర్శం స్ఫూర్తి : కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నెల రోజులపాటు యోగా సాధన కార్యక్రమాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలియజేశారు. గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమంపై సమన్వయ శాఖల అధికారులతో సమావేశంనిర్వహించి,అనంతరం పాత్రికే యుల సమావేశంలో కలెక్టర్, జెసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జూన్ 21న రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మందితో రికార్డు స్థాయిలో యోగా చేయించాలనే లక్ష్యంలో భాగంగానగరంలోని వైజంక్షన్ నుంచి లాలాచెరువు వరకు ప్రతిరోజు ఉదయం 7నుంచి 8 మధ్య యోగా సాధన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. యోగా పై స్ఫూర్తిదాయకమైన కథనాలను అందించాలని మీడియాకు సూచించారు.

- తరువాయి 2లో..

## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న
## ఆలయ అభివృద్ధికి కృషి..





- మంత్రి అచ్చెన్నాయుడు
- రూ.38 లక్షలతో రథశాల నిర్మాణానికి భూమి పూజ

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి ప్రభుత్వం కృషి చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి కోనసీమ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం కోనసీమ తిరుమల వాడపల్లి ఆలయంలో రూ.38 లక్షలతో నిర్మించనున్న రథశాల నిర్మాణానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు భూమి పూజ చేశారు. ముందుగా అచ్చెన్నాయుడుకు ఎమ్మెల్యే బండారుసత్యానందరావు, డిసి నల్లం సూర్యచక్రధరరావు, టిడిపి నాయకులు ముదునూరి వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు కరటూరి నరసింహారావు, కూసంపూడి రామకృష్ణం రాజు, వేద పండితులు

- తరువాయి 2లో..

# కల్తీ బాబోయ్ కల్తీ

- ఆత్రేయపురంలో కల్తీ నెయ్యి కలకలం
- శ్రీ లక్ష్మీ డ్రై ఫ్రూట్ షాప్ గోడౌన్‌లో 101 కేజీల కల్తీ నెయ్యి స్వాధీనం










**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం ఆత్రేయపురంలో గురువారం కల్తీ నెయ్యి కలకలం రేపింది. అంతర్జాతీయంగా పూతరేకుల తయారీకి గుర్తింపు పొందిన ఆత్రేయపురంలో శ్రీ లక్ష్మీ డ్రైఫ్రూట్ షాప్ గోడౌన్‌లో 101 కేజీల కల్తీ నెయ్యిని సరఫరా చేస్తుండగా స్థానికులు గుర్తించి దానిని స్వాధీనం చేసుకొనిరెవెన్యూపోలీస్ అధికారులకు అప్పగించారు. దీంతో సమాచారం అందుకున్న ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీకాంత్ చౌదరి రంగంలోకి దిగి శ్రీ లక్ష్మీ డ్రై ఫ్రూట్ షాప్ గోడౌన్‌లో 101 కేజీల కల్తీ నెయ్యి ఉన్నట్లు గుర్తించి వాటిని సీజ్ చేసి రెండు శాంపిల్స్ తీసుకుని హైదరాబాద్ సమీపంలోఉన్ననాచారం ప్రయోగశాలకు పంపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతే కేసులు నమోదు చేసి శాఖా పరమైన చర్యలు తీసుకుంటామనితెలిపారు. గత రెండు నెలలకాలంగా నిలిచి పోయింది

- తరువాయి 2లో..

# నిర్వాసిత గిరిజనులకు భూమికి భూమి ఏర్పాటు



## - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**రంపచోడవరం, మేజర్‌న్యూస్** : పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ నిబంధనలు ప్రకారం ల్యాండ్ టు ల్యాండ్ గిరిజనులకు ఏర్పాటు చేయడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వోలు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై సమావేశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, ఎల్ఎంసి స్పెషల్ కలెక్టర్ సరళ వందనం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పరిధిలో గిరిజన ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ద్వారా ల్యాండ్ టు ల్యాండ్ అదేవిధంగా ముంపు బాధితులకు ఆర్అండ్ఆర్ కాలనీలు ఏర్పాటు చేయుటకు ముఖ్యంగా చింతూరు డివిజన్లో ప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూములు గుర్తించాలన్నారు. ముంపు బాధిత గిరిజనులకు వ్యవసాయానికి అనువుగా ఉన్న భూములను ప్రైవేట్ భూములు ప్రభుత్వ భూములు సర్వే నెంబర్లతో సహా గుర్తించాలన్నారు. ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ నిబంధన ప్రకారం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు చేయడం జరుగుతుందన్నారు. నేషనల్ హైవే 516ఇరోడ్డుకు ఇరువైపులా బాధితులకు ప్యాకేజీ అమలుపై ఆయన ఆరా తీశారు. బ్రోకర్ల ప్రమేయం లేకుండా ప్రైవేట్ భూములుగుర్తించాలని, అదేవిధంగా ఏ సపోర్ట్ కావాలన్నా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సర్వే టీంలు, రెవెన్యూ టీములు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆన్లైన్ ఆఫ్లైన్లో సర్వే చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అంబేద్కర్, వెంకటేశ్వర్లు, నరసయ్య, తాసిల్దార్లు సిహెచ్ శ్రీనివాసరావు, కె.సూర్యనారాయణ, ఏ.వి. సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దారులు తేజస్విని, భాష, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## యోగాంధ్ర-2025 నిర్వహణకు
## ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** యోగాంధ్ర–2025 కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఇతర ముఖ్య శాఖల అధికారులతో కలిసి జిల్లాలో యోగ ఆంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న యోగా శిక్షణా తరగతులు, వివిధ రకాల పోటీల తదితర అంశాలపై జిల్లా కలెక్టర్.. అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో యోగా ఆంధ్ర 2025 కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకు సంబంధిత అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నెల 24 నుంచి ప్రతిరోజు యోగాపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలన్నారు. వివిధ రకాల పోటిలకు సంబంధించి గ్రామ స్థాయిలో మే 26 నుంచి 29 వరకు, మండల స్థాయిలో జూన్ 02 నుంచి 07 వరకు, జిల్లా స్థాయి పోటీలు జూన్ 09 నుంచి 14 వరకు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. అదేవిధంగా శిక్షణ తరగతులకు సంబంధించి యోగా ట్రైనర్లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీపీవో వి.రవికుమార్, ఆయుష్ వైద్య అధికారి డా.ఎంఎస్.ఆలీ, డీడీ ఐ అండ్ పీఆర్ డీ.నాగార్జున, కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వెంకటరావు, కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్మోహన్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర కాయర్ పరిశోధన సంస్థతో
## అధ్యయన బృందం సమావేశం

**అమలాపురం, మేజర్‌న్యూస్** : కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమలు, క్వాయర్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై కేరళ రాష్ట్రంలోని కేంద్ర కాయర్ పరిశోధన సంస్థతో గురువారం కోనసీమ జిల్లాకు చెందిన అధ్యయన బృందం సమావేశం అయిందని బృందం ప్రతినిధి జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీకేపీ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కాయర్ బోర్డు కోకో నట్ బోర్డులు సాంకేతిక శిక్షణ అంశాలపై బోర్డు సభ్యులతో బృందం అధ్యయనం చేసింద న్నారు. అదే విధంగా ఈ రెండు బోర్లకు కేంద్ర ప్రభు త్వం కల్పిస్తున్న రాయి తీలపై మార్కెటింగ్ అంశాలపై బృందం సుదీర్ఘంగా పరి శోధనా కేంద్రం అధికా రులతో సాధ్యసాధ్యాలపై చర్చించిందన్నారు. స్వయం సహాయక సంఘాలు రైతు ఉత్పత్తిదారులు సాంకేతిక శిక్షణ అంశా లపై కూడా బృందం చర్చించిందన్నారు. ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు గురించి కూడా బృంద సభ్యులు పరిశోధనా సంస్థ, బోర్డు సభ్యులతోబృందంఅధ్యయనం చేసిందన్నారు. స్థానికంగా విలువ ఆధారిత వస్తువులు పరిశ్రమల ఏర్పాటు ఉత్పత్తుల తయారీ,మార్కెటింగ్‌వంటిఅంశాలపైకూడా బృందం కూలంకశంగా చర్చించిందన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు మార్కెటింగ్ సంచాలకులు దీప్తి, జిల్లాకు చెందిన బృంద సభ్యులు ఎల్‌డిఎం కేశవ వర్మ, జిల్లా ఉద్యాన అధికారి బి.వి.రమణ, పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన జోనల్ అధికారి రమణారెడ్డి, డిఆర్డిఏ పిడి సాయినాథ్ జయచంద్ర గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటమే లక్ష్యం

మొదటిపేజి తరువాయి

యోగాతో అనారోగ్యాన్ని జయించిన వ్యక్తుల వివరాలను, యోగా సాయంతో విజయ తీరాలకు చేరిన వ్యక్తుల కథనాలను ఈ నెలరోజుల పాటు అందించాలని, యోగాంధ్ర ప్రచార కార్యక్రమంలో మీడియా కూడాభాగస్వామ్యంకావాలనిసూచించారు. రాజమండ్రి కేంద్ర కారాగారం (సెంట్రల్ జైలు)లో రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అటు పర్యాటక రంగాన్ని కూడా అభివృద్ధి చేసే క్రమంలో కడియం, గోపాద క్షేత్రం, వివిధ ఘాట్లలో యోగ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. యోగా ద్వారా చక్కని జీవనశైలి, మానసిక ఉల్లాసం కలగటమే కాక జీవన క్రమశిక్షణ కూడా అలవడుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవనంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు. అంతకు ముందు జిల్లా అధికారులతో యోగాంధ్ర కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రోజుకు ఒక శాఖ చొప్పున నెలరోజుల పాటుఅన్నిశాఖలు యోగా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల్లో యోగా పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. మే 27న యోగా సంఘాలతో, 28న అంగన్వాడి,ఆరోగ్య కార్యకర్తలతో ,మే 29 వ తేదీన సెంట్రల్ జైల్లో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమం మే 30న మెడికల్ ఆఫీసర్స్,వైద్యులతో, మే 31న మాజీ సైనిక ఉద్యోగులతో, జూన్ 1న కుటుంబాలతో (ఫ్యామిలీ యోగ), జూన్ 2న ఆటో,లారీ సంఘాలతో, జూన్ 3న మత్స్యకారులతో, జూన్ 4న గిరిజనులతో, జూన్ 5న ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలతో,జూన్6నఉపాధ్యాయులతో,జూన్7న రెసిడెన్షియల్ అసోసియేషన్ లతో, 8 న సీనియర్ సిటిజెన్లతో, 9న ఇంజనీరింగ్ విద్యార్థులతో... వరుసగా జూన్ 21 వరకు వివిధ యోగా కార్యక్రమాలు చేపట్టాలనిసంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరిచే యోగావెబ్ సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాలని వారంతా సాధన చేసేలా చూడాలని సూచించారు.

**-సీఎం యోగా సాధన ఆదర్శం స్ఫూర్తి..**కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు హాజరైన సమయంలో కలెక్టర్లు అలసిపోయినా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రి సమయంలో కూడా ఉత్సాహంగా పనిచేశారని, సమావేశాల మధ్యలో ఆయన ప్రాణాయామం చేసే వారిని కలెక్టర్ తెలియజేశారు. యోగాను కేవలం ఒక కార్యక్రమంగా కాక మానసిక శారీరక ఆరోగ్యాన్ని కలిగించే సాధనంగా ప్రతిఒక్కరు గుర్తెరిగి ఆచరించాలని విజ్ఞప్తి చేశారు. ఈనెలరోజుల కార్యక్రమాలలో అధికారులతో, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో ప్రజాప్రతినిధుల్ని భాగస్వామ్యం చేయాలని యోగాంతర కార్యక్రమానికి జిల్లా కోఆర్డినేటర్‌గా జాయింట్ కలెక్టర్ వ్యవహరిస్తారన్నారు. డివిజన్లో ఆర్డీవోలు, కోఆర్డినేటర్‌గా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, జైళ్ళ ఎస్పీ రాహుల్, డిఆర్ఓ సీతారామమూర్తి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ
## కాకినాడ జిల్లా మహానాడు

మొదటిపేజి తరువాయి

అభిప్రాయాలు తెలుసుకొని చర్చించేవారని ఇప్పుడు అవకాశం లేకపోవడం పట్లజిల్లాలో జిల్లాఅభివృద్ధి కుంటుపడిందని చెప్పారు. కార్యకర్తలకు ఆర్థిక భరోసా కల్పించి వారి ఎదుగుదలకు ప్రోత్సహించాలని నెహ్రూ అభిలాషించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను గత సీఎం జగన్ తన అవివేకతనంతో నాశనం చేసి రాష్ట్రాన్ని అధోగది పాలు చేశారన్నారు. 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారన్నారు. వాటికి ప్రజల నుంచి వచ్చిన పన్నులను వడ్డీలుగా చెల్లిస్తున్నామన్నారు. దేశంలో అందరికంటే ఎక్కువగా 32 వేల కోట్లు రూపాయలు పింఛన్లకు ఇస్తున్నామని వచ్చే నెల నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. అలాగేప్రతి నియోజక వర్గంలో ఎమ్మెస్ఎంఇ పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించుతున్నట్లు చెప్పారు. 2047కి దేశంలో మన రాష్ట్రం అభివృద్ధిలో అగ్రభాగంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు ప్రణాళిక రూపొందించారన్నారు. తెలుగుదేశంకార్యకర్తను గౌరవించి వారి ఉన్నతికి ప్రోత్సహించే పార్టీగా అభివర్ణించారు. గత సీఎం జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేశారని ప్రస్తుతంరాష్ట్ర పరిస్థితిని చంద్రబాబు చక్కబెడుతున్నా రని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, నాయకులు చిక్కాల రామచంద్ర రావు, ఎస్వీఎస్ఎన్ వర్మ,పిల్లి సత్తిబాబు, వాసిరెడ్డి ఏసుదాసు, కటకంశెట్టి బాబి, మహాసేన రాజేష్, తోట నవీన్, సుర్ల లోవరాజు, తుమ్మల సునీత,వేటుకూరి నాగమణి, వనమాడి మోహన్ వర్మ,ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహన్రావు, పెంకె శ్రీనివాస్ బాబా, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందుఎన్టీఆర్‌తో కలిసి పనిచేసినసీనియర్ నాయకులుచిక్కాల రామచంద్ర రావు, నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతులను ఘనంగా సన్మానించారు.

## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న
## ఆలయ అభివృద్ధికి కృషి..

మొదటిపేజి తరువాయి

పూర్ణకుంభం, వేద మంత్రాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ భక్తుల మనోభావాలకు తగిన విధంగా రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు తనవంతు సహకార అందిస్తానని అన్నారు. కార్యక్రమంలోఆర్డిఓ పి.శ్రీకర్, తాసిల్దార్ రాజేశ్వరరావు, కూటమి నాయకులు ముత్యాల బాబ్జి, జుజ్జవరపు హరిబాబు, పేరిచర్ల పుల్లంరాజు వర్మ, మద్దూర్ సుబ్బారావు, దండు రాంబాబు, నాయకులు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# కల్తీ బాబోయ్ కల్తీ

మొదటిపేజి తరువాయి

అనుకుంటున్న కల్తీ నెయ్యి గుట్టుచప్పుడు కాకుండా సరఫరాదారులు పూతరేకుల తయారీషాపులకుసరఫరా చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈఏడాది ఫిబ్రవరిలో ఆత్రేపురంలో పూతరేకుల కల్తీ నెయ్యివాడకంపై పత్రికల్లో కథనాలు రావడంతోఆహార భద్రత అధికారి బి.శ్రీనివాస్ దాడులు నిర్వహించారు. ఆదాడుల్లో స్థానిక షణ్ముఖ డిస్పోజబుల్‌ముడిసరకు అమ్మకం దారుడు, ఆత్రేయ డ్రైఫ్రూట్స్, నెయ్యి విక్రయదారుడు, శివపార్వతి పాలకోవ, పూతరేకుల తయారీదారుల నుంచి సేకరించిన నమూనాలు కల్తీ నెయ్యిగా గుర్తించారు. ఆహారపదార్థాల్లో నిబంధనలకు విరుద్ధంగా కల్తీ నెయ్యి వాడకంపై ఆయా షాపుల యజమానులకు ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికల ఆధారంగా కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు. ఇకపై ఆత్రేయపురంలో పూతరేకుల తయారీ షాపులకు సరఫరా చేసే నెయ్యి ప్యాకెట్‌లపై తయారు చేసిన తేదీ లేకుండా కల్తీనెయ్యి సరఫరా చేస్తే దుకాణాల లైసెన్సులు రద్దుచేసి కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. అయితే రెండు నెలలు తిరగకుండానే తిరిగి ఆత్రేయపురంలో పూతరేకులు తయారీ కేంద్రాలకు కల్తీ నెయ్యి సరఫరా అవుతుండడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కల్తీ నెయ్యి సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ దాడుల్లో వీఆర్వో పరంజ్యోతి, కానిస్టేబుల్ రాంబాబు లు ఉన్నారు.

# అందరి ఆకలి తీర్చే అక్షయ పాత్రగా అన్న క్యాంటీన్లు



## - మంత్రి కె.అచ్చెన్నాయుడు

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** పేద ధనిక తేడా లేకుండా అందరి ఆకలి తీర్చే అక్షయ పాత్రగా అన్న క్యాం టీన్లు పని చేస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ సహకార పశుసంవర్ధనం మార్కెటింగ్ మత్స్యశాఖల మంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నా రు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన 202 వ అన్నా క్యాంటీన్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం రూ.5 లకే ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనాలు ఏర్పాటు చేయడం ఆషామాషీ కాదని, నాణ్యమైన భోజనం పరిశుభ్రమైన వాతావరణంలో పెట్టే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి 15 రోజులకు ఒకసారి ఆర్టిజిఎస్, ఐవిఆర్ఎస్ లద్వారా లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని, తద్వారా 98% పనితీరు బాగుందని ప్రజాభిప్రాయం వెల్లడైందన్నారు. ఇప్పటి వరకు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన అన్న క్యాంటీన్లు ప్రతి నియోజకవర్గంలో ఉండాలని సంకల్పించి మరో 70 అన్నా క్యాంటీన్లకు టెండర్లు పిలవడం జరిగిందని తెలిపారు. ఇకపై 175 నియోజకవర్గాలలో అన్నా క్యాంటీన్లు నడుస్తాయన్నారు. వీటి నిర్వహణకై కమిటీని ఏర్పాటు చేసి సొసైటీని నియమించామన్నారు. స్థానికంగా పురప్రజలు తమ తమ పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్ లో ఆరోజు భోజన ఖర్చును విరాళంగా అందించవచ్చునని సూచించారు. అదేవిధంగా దాతలు ముందుకు వచ్చి ఒక నెల ఖర్చును కూడా అందించి దాతృత్వాన్ని చాటుకోవాలన్నారు. జిల్లా కేంద్రం అమలాపురంలో పండుగ వాతావరణంలో క్యాంటీన్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన అన్న క్యాంటీన్ నిరుపేదల ఆకలి తీర్చడంలో కీలకంగా మారాయన్నారు. అన్న క్యాంటీన్లు 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన సబ్సిడీ ఆహార సేవా కార్యక్రమమన్నారు. కిలో రూ.2 లకే సబ్సిడీ బియ్యాన్ని ప్రవేశపెట్టిన “అన్న”గా ప్రసిద్ధి చెందిన స్వర్గీయ ఎన్.టి రామారావు గౌరవార్థం ఈ కార్యక్రమానికి అన్న క్యాంటీన్‌గా నామకరణం చేశారన్నారు. నిరాశ్రయులు, పూటగడవని నిరుపేదలు మాత్రమే కాదు, మధ్య తరగతి వారు అన్న క్యాంటీన్లకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారని, గ్రామాల నుంచి వైద్య పరీక్షలు, చికిత్సల నిమిత్తం అసుపత్రులకు వచ్చే వారు వాటినే ఆశ్రయిస్తున్నారన్నారు. నిరుపేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడంతో పేదల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందించే సురక్షితమైన త్రాగు నీరు అందించే ఏర్పాట్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నా క్యాంటీన్ల నిర్వహణకు చర్యలు తీసుకున్నామన్నారు. ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణం పేదల కడుపునింపి పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిబద్ధతతో కార్యక్రమాన్ని పునరుద్ధరించినట్లు తెలిపారు. కేవలం రూ.5 లకే కడుపునిండా భోజనం పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అన్నా క్యాంటీన్లలో మెనూ ఖచ్చితంగా అమల య్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఆకలితో ఉన్న వారికి పట్టెడన్నం పెట్టడం ద్వారా ఎంతో సంతృప్తి సొంత మవుతుందని, ఇలాంటి ఓ మంచి కార్యక్రమంలో భాగమవుతున్న సిబ్బంది నిబద్ధత, సేవా దృక్పథంతో సేవలు అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిషాంతి, ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, కొత్తపేట శాసనస భ్యులు బండారు సత్యానందరావు, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, ఆర్డిఓ కె.మాధవి, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, మెట్ల రమణబాబు, మున్సిపల్ కమిషనర్ కె.వి.వి.ఆర్.రాజు తదితరులు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్ళపై సమీక్షించిన కమీషనర్





**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో 29 వార్డులకు సంబంధించి పన్ను వసూళ్ళపై గురువారం మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బందితో ఆస్థి పన్ను, ఖాళీ స్థలాల పన్నుల వసూళ్ళపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల అడ్మిన్‌లు, ఆయా సచివాలయాల పరిధిలో గలపన్నుదారులకు డిమాండ్‌నోటీసులు త్వరితగతిన అంద జేసి పన్ను వసూళ్ళపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన 20శాతం టాక్స్‌పై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. దీనికి సంబంధించి టీమ్‌లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పన్నుల వసూళ్లపై పర్యవేక్షించడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు. ఈ సమావేశంలో జి.గంగాధర రామారావు, సచివాలయ అడ్మిన్‌లు రవికిరణ్, రెడ్డి, వెంకటరమణ, భావన దీప్తి, పద్మశ్రీ, బాలాజి, సురేష్, దుర్గాప్రసాద్,పోలరాజు,తేజ,తోటప్రసాద్,సాయి,సిబ్బంది, పాల్గొన్నారు.

# పెరవలి ఎంపీడీవోగా కోడూరి ఉమా రాజ్యలక్ష్మి పద్మజ



**పెరవలి,మేజర్‌న్యూస్ :** పెరవలి మండల పరిషత్ అభివృద్ధి అధికారినిగా కోడూరి ఉమా రాజ్యలక్ష్మి పద్మజ మే 22వ తేదీ గురువారం బాధ్యతలు చేపట్టా రు. గతంలో రంప చోడవరం ఈవోఆర్డిగా పనిచేసే పదోన్నతి పై పెరవలి మండల ఎంపీడీవో గా వచ్చిన ఉమా రాజ్యలక్ష్మి పద్మజ ఇన్చార్జి ఎంపీడీవోగా పని చేయుచున్న సిహెచ్ వెంకటరమణ నుండి బాధ్యతలు స్వీకరించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంజనేయస్వామిని అర్చించడం స్మరించడం దర్శించుకోవడం ద్వారా అంతా శుభాలే కలుగుతుందని వేద పండితులు యాతగిరి మద్వేష్ అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం స్థానిక గోడారిగుంట జర్నలిస్ట్ కాలనీలో వేంచేసి ఉన్న సత్యదేవ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ దాసాంజనేయస్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి విశేష పుష్పాలంకరణ చేశారు. నాగవల్లి పూజ, సింధూరం పూజ, నిమ్మకాయలపూజ,అప్పాలపూజలు నిర్వహిం చారు. భక్తుల నుద్దేశించి మద్వేష్ మాట్లాడుతూ ఆంజనేయస్వామి పూజ ద్వారా సకల పాపాలను పరిహరించుకోవడమే కాక అనేక శుభాలను పొందగలమన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి




**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగి హైస్కూల్ సమీపంలో ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద శ్రీ హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహిం చారు. హనుమాన్ జయంతిని పరిష్కరించుకొని గురువారం ఉదయంనుండి భక్తులు స్వామివారిని తమలపాకులు దండలు వేసి, పండ్లను నైవేద్యంగా పెట్టి పూజలు నిర్వహించారు. పురోహితులు అర్చనలు, స్వామివారికి పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్థానిక హెూమ్ నీడ్స్ వ్యాపారి మల్లి రెడ్డి గోవింద్ నాగ గౌరీ శంకర్ ఆర్థిక సహకారంతో మధ్యాహ్నంఅన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. మిర్తి పాటి భాస్కర్, నాగులపల్లి వీరబాబు, పైడాలక్ష్మి,బి వి ఎస్ ఎన్ గుప్తా, శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపకులు స్వర్గీయ పొట్లాడచక్రం కుటుంబ సభ్యులుకార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్థానిక్ సీఐ ఎన్ సన్యాసి నాయుడు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2500 మందిభక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలానే స్థానిక శ్రీరామ్ నగర్ లో జామి అప్పారావు ఆధ్వర్యంలో, సూరంపాలెం లో గ్రామానికి చెందిన యువత ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు.

# మానవత్వం చాటిన ఐటీఐ విద్యార్థి పరమేశ్వర్, డీసీపీయూ సిబ్బందిని సత్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** గత మంగళవారం కాకినాడ ఆర్టీసీ బస్ డిపో సమీపంలో ఏ దిక్కు లేక ముగ్గురు చిన్నారులతో వర్షంలో ఆకలి, అనారోగ్యానికి గురైన తన బిడ్డల దుస్థితి చూసి రోధిస్తున్న జిల్లా రామలక్ష్మి ని చూసి ఎవరూ స్పందించకపోవడంతో, అక్కడే ఉన్న కె.గంగవరం మండలం కుందూరు సావారానికి చెందిన వనుము పరమేశ్వర్, మత్స్యకారుడు రాజు.. వెంటనే స్పందించి జిల్లా బాలల పరిరక్షణ విభాగం(డీసీపీయూ)సిబ్బందికి సమాచారం ఇవ్వడంతోపాటు ఆ ఒంటరి మహిళను తన చిన్నారులను డీసీపీయూ బృందంతో కలిసి జీజీహెచ్‌లో ఉన్న వన్ స్టాప్ సెంటర్‌కి తరలించి సపర్యలు చేసి, చిన్నారికి చికిత్స అందించారు. బాలల సంక్షేమ సమితి ఆదేశాల మేరకు సఖి వన్ స్టాప్ సెంటర్‌కు తరలించి సంరక్షణ కల్పించారు. ఈ విషయాన్ని దినపత్రికల ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. సీపీవో పీ.త్రినాథ్ తో కలిసి ఐటీఐ మూడో సంవత్సరం చదువుతున్న వనుము పరమేశ్వర్, ప్రొటెక్షన్ అధికారి కె.విజయ లను ప్రత్యేకంగా సత్కరించారు. ఆపదలో ఉన్న దీన మహిళ, తన చిన్నారుల దుస్థితి చూసి వెంటనే స్పందించడం అభినందినీయమన్నారు. ఇటువంటి సేవాగుణంతో భవిష్యత్తులోను కొనసాగించాలని, మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఐటీఐ విద్యార్థి పరమేశ్వర్ కు సూచించారు. డీసీపీయూ సిబ్బంది జిల్లాలో ఇటువంటి నిస్సహ్య పరిస్థితుల్లో ఉన్న వారిని గుర్తించి ఇదే అంకితభావంతో సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీసీపీయూ కౌన్సిలర్ బి.దుర్గా రాణి, సోషల్ వర్కర్ ఎస్.చినబాబు, ఔడబ్ల్యూఆర్ దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

# కోకో పెంపకాన్ని ప్రోత్సాహం అందించాలి



-కోకో సాగులో అంతర్ పంట ద్వారా అదనపు ఆదాయం

-జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా కోకో తోట పంటల విస్తరణపై ఉద్యానశాఖ అధికారులు దృష్టి సారించాలని ఆతద్వారా అదనపు ఆదాయం పొందడానికి అవకాశం ఉంటుందని జిల్లాకలెక్టర్ పి ప్రశాంతి సూచించారు.స్థానిక కలెక్టరేట్లో గురువారంకోకో క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, 600 హెక్టార్లలో కోకో తోటలు సాగు అయ్యేలా చూడాలని,అందుకుఅనుగుణంగా లక్ష్యాన్ని నిర్దేశించుసుకోవాలని పేర్కొన్నారు. ఆమేరకు రైతులను ప్రోత్సహించే క్రమంలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కొబ్బరి, ఆయిల్ పామ్ పంటలలో అంతర పంటగా వేసే కోకో తోటల పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుల భాగంగా ర్యాలీలు, ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి నెల రైతులలో అవగాహనా కల్పించడం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాల న్నారు. రైతుల క్షేత్ర సందర్శన (ఫార్మర్ విజిట్స్) తప్పక ఉండాలని చెప్పారు. కార్యాచరణ సిద్ధం చేసుకుని రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆసక్తి కలిగిన రైతుల సామర్థ్య పెంపుకై కృషి చేయాలని ఆదేశించారు. దేవరపల్లి, చాగల్లులో నర్సరీల ఏర్పాటు సాధ్యా సాధ్యాలను పరిశీలిం చాలని చెప్పారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను(ఎఫ్‌పిఓ) నాబార్డ్, నాఫెడ్, ఎన్‌సిడిసి, ఎపిఎమ్ఏఎస్ వంటి ఏజెన్సీల సహకారంతో ఏర్పాటు చేయాలన్నారు.అది వీలుకాని పక్షంలో కోకో సహకార సంఘాల ఏర్పాటు సాధ్యా సాధ్యాలను పరిశీలించాలని చెప్పారు. రెండు ప్రాసెసింగ్ యూనిట్లు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.

**-మట్టి రహిత మొక్కల పెంపకం..**మట్టి అవసరం లేకుండా వ్యర్థాల నుంచి తయారు చేసిన కంపోస్టుతో మొక్కలను పెంచే ప్రాజెక్టు గురించి కలెక్టర్ చర్చించారు. గృహ వ్యర్థాలు, ఆహార వ్యర్థాలు, మున్సిపల్ వ్యర్థాల సాయంతో తయారుచేసిన కంపోస్ట్ మొక్కల పెంపకానికి ఎలా ఉపయోగపడుతుందో కేరళకు చెందిన డాక్టర్ మనోజ్ వివరించగా , దీనిని జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. నర్సరీల లోని పూల వ్యర్థాలు, రైతు బజార్లు, కళ్యాణ మండపాలు, హెూటళ్ళు, గ్రామపంచాయతీల లోని వ్యర్థాలను సేకరించి మొక్కల పెంపకానికి వినియోగించాలని, దీనిపై పూర్తిస్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి. సుజాత కుమారి, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి ఏ. దుర్గేష్, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ ఏ . శ్రీనివాసరావు, ఉద్యాన అధికారి అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# దత్తక్షేత్రంలో హనుమాన్ జయంతోత్సవాలు

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం అనఘా దత్తక్షేత్రంలో హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ విశ్వ హైందవ పరిషత్ మరియు జై హనుమాన్ సేవాసమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. పెహల్గాం దాడి ఘటన తర్వాత జరిగిన ఆపరేషన్ సింధూర్ వంటి ఆపరేషన్ లో పాల్గొన్న మన సైనికులకి బలం మనోధైర్యం కలగాలని దేశానికి రక్షణగా నిలబడడానికి ఆ హనుమంతుడు యొక్క శక్తి ఆశీర్వాదములు దేశానికి నాయకులకి సైన్యానికి ప్రజలకి ఉండాలనే సంకల్పంతో హనుమాన్ చాలీసా పారాయణ చేయడం జరిగిందని నిర్వాహకులు దువ్వ వెంకటేశ్వరరావు, సురేంద్ర దత్త తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, జనసేన నాయకులు మురాల శెట్టి సునీల్ కుమార్, చెల్లుబోయిన సతీష్, విశ్వ హైందవ పరిషత్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

-ఖండవల్లి, కానూరు, ఉసులుమర్రు, గ్రామాలలో భారీ అన్నసమారాధనలు

-మండల వ్యాప్తంగా పలుచోట్ల ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు



**పెరవలి,మేజర్‌న్యూస్ :** మే 22వ తేదీ గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా పెరవలి మండలంలోని వివిధ గ్రామాలలో హనుమాన్ ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి.పెరవలి జాతీయ రహదారి సెంటర్‌లో ఉన్న అభయ ఆంజనేయస్వామి వారి ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష తమలపాకులు గ్రంథ సింధూర పూజలు ఘనంగా జరిగాయి.ఈఉత్సవాల్లోముఖ్యఅతిథులుగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక సాంస్కృతిక శాఖమంత్రి కందుల దుర్గేష్ మరియు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉసులుమర్రు గ్రామంలో నర్సాపురం నిడదవోలు రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన భారీ ఆంజనేయ స్వామి విగ్రహానికి భక్తులు 20 అడుగుల పొడవైన భారీ గజమాలను భారీక్రేన్ సహాయంతో అలంకరించారు. ఖండవల్లి గ్రామంలో వెలిసిన శ్రీభక్తాంజనేయస్వామి వారి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు హెూమాలు ఆలయధర్మకర్త అయిన భూపతిరాజు సూర్యనారాయణరాజు (కృష్ణ) ఆధ్వర్యం ఏర్పాట్లు ఘనంగా చేశారు.మే 22వ తేదీ గురువారం ఉదయం హనుమాన్ జయంతి సందర్భంగా ఖండవల్లి గ్రామం నందు హనుమాన్ జయంతి వేడుకలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్‌డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నిడదవోలు మాజీశాసనసభ్యులుబూరుపల్లిశేషారావు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారుతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 4 వేల మందికి భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. స్వామివారి మీద అచెంచెల భక్తితో పెరవలి మండలంలో జరిగిన హనుమాన్ బైక్ ర్యాలీలో పాల్గొను వివిధ గ్రామాల భక్తులకు అన్నవరం సత్యనారాయణస్వామి వారి ప్రసాద వితరణ చేశారు. మండల కేంద్రమైన పెరవలి నుండి బైకులతో భారీ హనుమాన్ బైక్ యాత్ర జరిగింది.మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన హనుమాన్ భక్తులు ఈ యాత్రలో పాల్గొన్నారు.అదేవిధంగా కానూరు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. హనుమజ్జయంతి సందర్భంగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్న సమారాధనకు సుమారు 3000 మంది భక్తులు హాజరై అన్నప్రసాదాలు స్వీకరించారు. ముక్కామల కాపుల ఆంజనేయస్వామి గుడి వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఏకాహం భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పిట్టల వేమవరం, కడింపాడు, మల్లేశ్వరం, అన్నవరప్పాడు, నల్లకులవారిపాలెం, కాపవరం, కొత్తపల్లి, కాకరపర్రు, తీపర్రు, కానూరు అగ్రహారం, నడిపల్లి గ్రామాల్లో కూడా హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

## అర్ధరాత్రి బీభత్సం సృష్టించిన కారు



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం పాదగయ సెంటర్లో బుధవారం అర్ధరాత్రి కారు బీభత్సం సృష్టించింది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఢీ కొట్టి స్థానిక పాదయా క్షేత్రం వద్ద పార్కింగ్ లో ఉన్న మోటార్ సైకిళ్ళ పైకి దూసుకు వెళ్ళింది. బైక్ పై ప్రయాణించిన ముగ్గురు వ్యక్తులకు తీవ్రగాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమం ఉన్నట్లు తెలుస్తుంది. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని పిఠాపురం ఇందిరానగర్ కి చెందిన పల్లా కృష్ణ, ఏడిది వెంకటేష్, కే మహేంద్రగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనలో ఐదు మోటార్ సైకిళ్ళు ధ్వంసం అయ్యాయి. కారులో బెలూన్ ఓపెన్ కావడంతో... కారులోప్రయాణిస్తున్నవారికి ప్రమాదం తప్పింది. అర్ధరాత్రి అతివేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తుంది. అర్ధరాత్రి సమయం కావడంతో,భక్తులు ఎవరూ లేకపోవటంతో పెను ప్రమాదం తప్పింది. కారు ముందు భాగంలో ఉన్న అద్దానికి ఒక వ్యక్తితలవెంట్రుకలుచిక్కుకోవడం ప్రమాద తీవ్రతను తెలియజేస్తుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మద్యానికి బానిసై వ్యక్తి మృతి



**పెరవలి,మేజర్‌న్యూస్ :** పెరవలి మండలం నడుపల్లికోటకు చెందిన చదలవాడ ప్రసాద్,వయసు37సం.అను అతను గత ఐదు సంవత్స రాలునుండి నడుపల్లికోట గ్రామమలో ఉంటూమెకానిక్‌గా పని చేస్తూ జీవిస్తున్నట్లు, అతని పెళ్లి అయినప్పటి నుండి అధిక మద్యం త్రాగే అలవాటు ఉన్నట్లు. మే 21వ తేదీ బుధవారం సాయంత్రం6 గంటల సమయంలో తిండితినక అధిక మద్యం త్రాగి స్పృహ కోల్పోవడం వలన వెంటనే అతని బంధువులు తణుకు గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా అప్పటికె చనిపోయినట్లు అతని భార్య అయిన చదలవాడ ఆదిలక్ష్మి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పెరవలి ఎస్సై ఎం వెంకటేశ్వరావు తెలియజేశారు.

## మాజీ సీఎం జగన్‌కు నియోజకవర్గ పరిస్థితులు వివరించిన మాజీ మంత్రి తోట నరసింహం



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నియోజక వర్గ పరిస్థితులు గురించి అనుబంధ విభాగాలు కమిటీల గురించి జగ్గంపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీఇంచార్జ్,మాజీ మంత్రి వర్యులు మరియు మాజీ పార్లమెంటు సభ్యులు తోట నరసింహం, యువ నాయకుడు తోట రాంజీ చర్చించారు.

## అమలాపురంలో ఘనంగా టీడీపీ మినీ మహానాడు

**అమలాపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా మినీ మహానాడు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగినది. జిల్లా మినీ మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వ్యవసాయ శాఖ మంత్రి కోనసీమ జిల్లా ఇన్చార్జి మంత్రి కె.అచ్చం నాయుడు పాల్గొన్నారు. గురువారం అమలాపురం క్షత్రియ పరిషత్ హాలులో జరిగిన జిల్లా మినీ మహానాడులో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పి.గన్నవరం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నామన రాంబాబు పాల్గొని సూపర్ 6 పథకాల గురించి తీర్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా నామన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని కూటమి ప్రభుత్వం ఒకవైపున అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తూనే, మరొకపక్క సంక్షేమ కార్యక్రమాలను నిర్విఘ్నంగా పూర్తి చేయడానికి సంసిద్ధతతో ఉంటూ, ఇప్పటివరకు దశలవారీగా ఈ సూపర్ 6 పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, త్వరలోనే మిగతా పథకాలను కూడా ప్రవేశపెడతామని చెప్పి తీర్మానం చేయడమైనది. జిల్లా మినీ మహానాడులో ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుకొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు. టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మెట్ల రమణబాబు.జిల్లాలోని ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు రాష్ట్ర, జిల్లా, నాయకులు మరియు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి



- మత్స్యకార భరోసాపై మాట నిలబెట్టుకున్న నారా లోకేష్
- కాకినాడ జిల్లా మహానాడులో ఎంపీ సానా సతీష్ బాబు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లా అభివృద్ధికి అందరం కలిసి సమిష్టిగా కృషి చేస్తామని ఎంపీసానా సతీష్‌బాబు తెలిపారు.కాకినాడ జిల్లా మహానాడు లో ఎంపీ సానా సతీష్ బాబు పాల్గొని మాట్లాడుతూ 265 రోజులు పాటు 3123 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన యువ నాయకుడు లోకేష్ అని, యువగళం సమయంలో లోకేష్‌కి మన కాకినాడ జిల్లాలో అనేక సమస్యలు దృష్టికి తీసుకోని వెళ్ళామని, మత్స్యకారులకు 20 వేల రూపాయలు మత్స్యకార భరోసా ఇస్తాము అని చెప్పి మాట నిలబెట్టుకున్న నాయకుడు నారా లోకేష్ బాబు అన్నారు. కాకినాడ జిల్లా అభివృద్ధి కోసంమేము అందరం కృషి చేస్తాము అన్నారు. ఎస్‌సిజెడ్ లో అన్ని పరిశ్రమలు అన్ని కలిపి స్కిల్ డెవలప్మెంట్ తీసుకోని వచ్చి స్థానిక యువతకి ఉద్యోగ అవకాశలు కల్పించాలన్నారు. ఎస్‌సిజెడ్ లో పెట్రోలియం కేరిడార్ ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. కాకినాడలో 11 ఎకరాల్లో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ పాతది కావడంతో.. దాని స్థానంలో 2500 బెడ్స్‌తో నూతన హాస్పిటల్ నిర్మించడానికి కృషి చేస్తాను అని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి పి.నారాయణ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్, శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ, చిన రాజప్ప, కొండబాబు, సత్యప్రభ రాజా, ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, పిల్లి సత్యన్నారాయణ మూర్తి, చిక్కాల బాబీ, వీరు, శ్రీనివాసబాబా తదితరులు పాల్గొన్నారు.

## నాగ భూషణం కుటుంబాన్ని పరామర్శించిన ఎంఈఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు

**యు.కొత్తపల్లి,మేజర్‌న్యూస్ :** ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన అమినాబాద్ గ్రామానికి తొలి తరం మాదిగ రిజర్వేషను పోరాట సమితి కార్యకర్త, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ సాధన కోసం పోరాడిన ఏడిద నాగభూషణం కుటుంబాన్ని జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య నాయకులు, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం పరామర్శించారు. కొండేపూడి కుమారులు భూషణం కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా మాదిగ జిల్లా ఉద్యోగుల సమాఖ్య నాయకులు, కొండేపూడి శ్యాంబాబు కుమారులు, కొండెపూడి రాజాజి రాయ్, రాహుల్ రాయ్ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ సాధనలో జీవితాలను అర్పించిన కార్యకర్తలను మాదిగ జాతి ఎప్పుడూ గుండెలలో పెట్టుకుంటుందని, వారి త్యాగాలు వృథాపోలేదని కొండెపూడి రాజాజీ రాయ్ అన్నారు. వర్గీకరణ సాధనలో కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి ఉద్యమం కోసం పోరాడిన ఏడిద నాగ భూషణం కుటుంబానికి ఎప్పుడూ అండగ వుంటామని భరోసా ఇచ్చారు.



సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు జుత్తుక బాబురావు మాట్లాడుతూ తనతో కలసి పనిచేసిన క్షణాలు మరువలేనని అయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మోర్త రవి మాదిగ, యంఇయఫ్, జిల్లా ఎంఈఎఫ్ ఆర్థిక కార్యదర్శి బెన్ జాన్సన్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మోర్త కోటి, దూలపల్లి సూరిబాబు, కొండెపూడి వీర్రాజు, ఏడిద కిరణ్, దొరబాబు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో గురువారం ఏజెన్సీ ఏడు మండలాల పరిధిలోని రైతు ఉత్పత్తి సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రైతు ఉత్పత్తి సంఘాలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. రైతులు అభివృద్ధి చెందే విధంగా ఎన్జీవోలు సపోర్టు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా రైతులు అభివృద్ధి చెందుటకు రైతు ఉత్పత్తి సంఘాలకు ఏమి కావాలో లిఖితపూర్వకంగా తెలియజేయాలన్నారు. రైతు ఉత్పత్తి సంఘాలు అభివృద్ధి చెందే విధంగా బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతంలో రుణాలు తీసుకున్న సంఘాలు ఏ వ్యాపారాలు చేస్తున్నది, అదేవిధంగా ఎంత లాభం వచ్చింది మండలాల వారీగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఒక్కొక్క మండలంలో ఎన్ని రైతు ఉత్పత్తి సంఘాలు ఏర్పాటు చేసింది ఆయన ఆరా తీశారు. ఒక్కొక్క సంఘంలో ఎంతమంది సభ్యులు ఉన్నది ఆయన ఆరా తీశారు. ఈ సంవత్సరం, గత సంవత్సరం రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా ఎన్ని మెట్రిక్ టన్నుల జీడిపిక్కలు రైతులు నుండి కొనుగోలు చేసింది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలో గిరిజనులు చిన్న యూనిట్లు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఏడీఏలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు గిరిజన రైతులను సంఘాలలో భాగస్వాములను చేసి రైతు ఉత్పత్తి సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతు ఉత్పత్తి సంఘాలకు సబ్సిడీపై కరెంటు, వ్యవసాయ పరికరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రంపచోడవరం, గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల పరిధిలో ఇండస్ట్రియల్ పార్కు సుమారు యాభై ఎకరాలలో ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు ఉత్పత్తి సంఘాలు అభివృద్ధి చెందే విధంగా నోడల్ అధికారిని నియమించడం జరుగుతుందన్నారు. రైతులు, రైతు ఉత్పత్తి సంఘాలు దళారులు దగ్గర మోసపోకుండా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క మండలంలో ఎన్ని విడివికేలు ఉన్నవి, ఎంతమంది సభ్యులు ఉన్నది ఆయన ఆరా తీశారు. రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా వచ్చిన రైతులను అభివృద్ధి చేయుటకు ముందుగా ప్రపోజల్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని రైతు ఉత్పత్తి సంఘాలకు ఒక వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులకు కావలసిన పరికరాలు గురించి ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసి సమర్పించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులకు, రైతు ఉత్పత్తి సంఘాలకు ఎరువులు, గోడౌన్స్ ఏర్పాటు చేయాలని రైతులు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, వెలుగు ఏపీడి దేగలయ్య, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు సిహెచ్.కె.వి. చౌదరి, కె.సావిత్రి, మండల వ్యవసాయ శాఖ అధికారి కె.లక్ష్మణ్,వెలుగు డిపిఎం పరమేశ్వరరావు, ఈ ఈ రవికుమార్, ఎన్జీవోలు, రైతు ఉత్పత్తి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓడలరేవు ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయిలో ఘనత

- కాంపిటీషన్ సక్సెస్ రివ్యూ సర్వేలో 15వ స్థానం




**అల్లవరం,మేజర్‌న్యూస్ :** ప్రముఖ జాతీయ పబ్లికేషన్ సంస్థ 'కాంపిటీషన్ సక్సెస్ రివ్యూ' దేశవ్యాప్తంగా నిర్వహించిన ఉన్నత విద్యా సంస్థల సర్వేలో, ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల జాతీయస్థాయిలో సూపర్ ఎక్సలెన్స్ కనబరుస్తున్న పురోగతిశీల కాలేజీల జాబితాలో 15వ స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా బీవీసీ విద్యా సంస్థల అధినేత బోనం కనకయ్య, చైర్మన్ బోనం కృష్ణ సతీష్‌తో కలిసి వెలువరించిన ఒక పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ, "ఈ గుర్తింపు మా కళాశాల యొక్క బోధన సామర్థ్యం, విద్యార్థుల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు, ఆధునిక సదుపాయాలు, ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అనేక అంశాలలో మా కృషికి ఫలితంగా దక్కిన ప్రతిష్టాత్మక స్థానం" అని తెలిపారు. అలాగే,రాష్ట్రస్థాయిలో కూడఅత్యుత్తమ ఇంజనీరింగ్ కళాశా లలో 4వ స్థానాన్ని పొందినందుకు గర్విస్తున్నామని, ఇది తమ సంస్థ సమిష్టిగా చేపట్టిననిబద్ధతకునిలువెత్తు నిదర్శనమని వారు పేర్కొన్నారు.

## లారీ అసోసియేషన్ అధ్యక్షునిగా రాంబాబు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ది సెంట్రల్ డెల్టా లారీ అసోసియేషన్ అమలాపురం అధ్యక్షునిగా నల్లా శ్రీరాములు రాంబాబు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎన్నికల్లో కార్యదర్శిగా పోలిశెట్టి గీతా రాంబాబు,గౌరవ అధ్యక్షులుగా కురచ రాజారావు, ఉపాధ్యక్షుడిగా కోరసిక శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీగా నల్లా భాస్కరరావు, అల్లూరి సురేంద్ర వర్మ, ముఖ్య సలహాదారునిగా అడపా జనార్ధన రావు ఎనిమిది మంది సభ్యులును ఎన్నుకున్నారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికల్లో ఎటువంటి వివాదం లేకుండా ప్రశాంతంగా ముగిసింది.

## శ్రీశ్రీ హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా అన్నదానం- ప్రత్యేక పూజలు



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం మండలం, వాలు తిమ్మాపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద గురువారం శ్రీ హనుమాన్ జన్మదినోత్సవం పురస్కరించుకుని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి బి.వి.చౌదరి, ప్రధాన అర్చకులు పెద్దింటి భావన్నారాయణచార్యులుల ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుండి విశేష పూజలు, అభిషేకాలు, ఆకు పూజ, సింధూర పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటల నుండి అన్నసమారాధన కార్యక్రమం దేవస్థాన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), కాకినాడ జిల్లా దేవదాయ శాఖ అధికారి ఇ.వెంకట సుబ్బారావు, సైరస్ ఇండస్ట్రీస్, లలిత రైస్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు, వాలుతిమ్మాపురం గ్రామ టిడిపి నాయకులు సైనం సాల్మన్‌రాజు, గ్రామ నాయకులు, దేవదాయ శాఖకు చెందిన వివిధ కార్యనిర్వాహణాధికారులు, (బళ్ళ నీలకంఠం, తలాటం వెంకట సూర్యనారాయణ),సిబ్బంది బిక్కిన నాని,, పాల్గొన్నారు. అన్నదానంలో సుమారు 2500మంది పాల్గొని, స్వామివారి ప్రసాదం స్వీకరించారు.

# జీవవైవిధ్య సంరక్షణతోనే సుస్థిర అభివృద్ధి





## – సెంట్రల్ జైల్ సూపరెంటిండెంట్ రాహుల్

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : జీవవైవిధ్య సంరక్షణతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని రాజమండ్రి కేంద్ర కారాగార సూపరింటెండెంట్ ఎస్. రాహుల్ పేర్కొన్నారు. అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని గురువారం రాజమండ్రి సెంట్రల్ జైల్లో మొక్కల సంరక్షణ, నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. రాహుల్ మాట్లాడుతూ గత ఏడాది రాజమండ్రి కేంద్ర కారాగారానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య పురస్కారం లభించిందని గుర్తు చేశారు. ఎంతో చారిత్రాత్మకమైన రాజమండ్రి సెంట్రల్ జైలులో జీవవైవిధ్య సంరక్షణకు ఖైదీలు కూడా ఎంతో కృషి చేస్తున్నారని, వారిని అభినందించారు. జైలు ఆవరణలో ఖైదీలు తో ఆయన మొక్కలు నాటించారు. అలాగే జైలు ప్రాంగణంలో సంచరించే వేలాది పక్షుల కోసం వరి కంకుల కుచ్చులను వేలాడ దీయించారు. వేసవిలో పక్షుల కోసం జైల్లో నీటితో పళ్లాలను ఏర్పాటు చేశారు. జైల్లో నిత్యం రాలుతూ ఉండే చెట్ల ఆకులను, పువ్వులను నిత్యం సేకరించి వాటి ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేస్తున్నామని రాహుల్ అన్నారు. అలాగే వర్మి యార్డును ఏర్పాటు చేసి వర్మీ కంపోస్టును కూడా తయారీ చేస్తున్నామన్నారు. వాడేసిన ప్లాస్టిక్ బాటిళ్లను వేరే రకంగా మలిచి తిరిగి ఉపయోగిస్తున్నామని చెప్పారు. 200 సంవత్సరాలు పైబడి ఉన్న ఎన్నో చెట్లు ఈ కారాగారంలో ఉన్నాయని వాటిని ప్రత్యేక శ్రద్ధతో సంరక్షిస్తున్నామన్నారు. ఉడతలు, ముంగిసలు, గోరింకలు, రామ చిలుకలు, కాకులు, కోయిలలు, బాతులు వంటి ఎన్నో జీవజాతులు రాజమండ్రిజైల్లోహాయిగా సంచరిస్తున్నాయన్నారు.రాజమండ్రి సెంట్రల్ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ ఎం.రాజకుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, శుభ్రతకు జైల్లో నిత్యం అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్ బిరత్నరాజు,పర్యావరణమిత్రచిలుకూరి శ్రీనివాసరావు జైలర్లు ఇతరసిబ్బంది,పెద్దఎత్తున ఖైదీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ



**పెద్దాపురం,మేజర్‌న్యూస్** :పెద్దాపురం ప్రధమశ్రేణిశాఖా గ్రంధాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా పుస్తక పఠనం, కథలు చదివి వినిపించడం, స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుణ్ణం లక్ష్మీనారాయణ, గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లియ్య, విద్యార్థులు,పాఠకులుతదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధ్యక్షురాలు మట్టం శాంత కుమారి పర్యటన విజయవంతం

**చింతూరు మేజర్ న్యూస్** : బిజెపి జిల్లా అధ్యక్షురాలు ఎం.శాంతకుమారి నాలుగు మండలాల పర్యటన విజయవంతం ఏజెన్సీలో పర్యటన విజయవంతమైనది. భారతీయ జనతా పార్టీ వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షురాలు మట్టం శాంతకుమారి పార్టీ జిల్లా నాయకులు చొల్ల బుజ్జి రెడ్డి (రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఏపీ) ఉయిక బుల్లి కొండలు దొర, డివిజన్ డివిజన్ అధ్యక్షులు కారం రామన్న దొర (ఢిల్లీ బాబు), స్థానిక బిజెపి నాలుగు మండల నాయకులను కలుస్తూ వి.ఆర్.పురం కూనవరం, ఎటపాక మండలాల సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా చింతూరులో బిజెపి ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మట్టం శాంతకుమారి మాట్లాడుతూ బిజెపి (ఎన్డీఏ) ప్రభుత్వం వీడిన మండలాలు గ్రామాలకు పోలవరం ప్యాకేజీ ఇస్తుందని స్పెషల్ డీఎస్సీని నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు విద్యాభివృద్ధికి పెంచిందన్నారు. ఏజెన్సీలో జాతీయ రహదారులు మంచినీరు వైద్య ఆరోగ్య రంగాల వారికి అభివృద్ధి నిధులు పెంచిందన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం సిందూర్ కార్యక్రమం విజయవంతం నిర్వహించబడింది. భారతదేశ ఖ్యాతిని రక్షణ రంగంలో గొప్పతనాన్ని చాటిందన్నారు. దేశంలో కేంద్రం ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయాలను విమర్శించేవారు. నిజానికి భారత ప్రజల అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. రాబోయే కాలంలో బిజెపి మాత్రమే దేశఐక్యతను అభివృద్ధిని జాతిఐక్యతను కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నోముల రామారావు, పాయం వెంకయ్య. మండల పార్టీ అధ్యక్షులు డి.వి.ఎస్. రమణా రెడ్డి, మండల సీనియర్ నాయకులు కట్ట ముత్తయ్య, మూట మల్లేష్, శ్యామల లక్ష్మణరావు, ఎం. శ్రీను మీడియా ప్రసాద్, మడివి నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఎండియూ వ్యవస్థను రద్దు చేయవద్దు

## మరింత మెరుగు పరచాలి- సిపిఎం

**పెద్దాపురం, మేజర్ న్యూస్** : ప్రజలకు నిత్యావసరాల పంపిణీలో ఎండియు వ్యవస్థను రద్దు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, దీనితో పాటు రేషన్ షాపుల వద్ద కూడా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని పెద్దాపురం సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. నిర్వహణ లోపాలు సరిదిద్ది ఎండియు వ్యవస్థను మరింత మెరుగుపరచాలని అవినీతికి తావు లేకుండా ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేయాలని సిపిఎం మండల పార్టీ కోరింది. ఎండియు వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే బియ్యం అందించడం ఎంతో సౌకర్యాంగా ఉంటుందని, కాని ఎండియు వాహనం వచ్చే సమయానికి కూలీ పనులకు వెళ్ళిన పేదలకు తరువాత రేషన్ డిపో వద్ద సరుకులు పంపిణీ అయ్యేలా ఏర్పాటు చేయాలని, మొత్తం వ్యవస్థనే రద్దు చేయడం సమంజసం కాదని, వారు తెలిపారు. ఎండియు వ్యవస్థ రద్దు వలన వాహనాల డ్రైవర్లకు ఉపాధి లేకుండా పోతుందని, డీలర్లు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా రేషన్ షాపులును కిరాణా దుకాణాలుగా మారుస్తామని, కేంద్రం అందించే భారత ఉత్పత్తులను తక్కువ ధరకు అందిస్తానని, దీనికి కేంద్రం ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, ప్రభుత్వం ప్రకటించిందని, రేషన్ షాపుల నిర్వహణపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సిపిఎం పార్టీ కోరింది. కావున రాష్ట్ర ప్రభుత్వం ఎండియు వ్యవస్థ రద్దు నిర్ణయం ఉపసంహరించుకోవాలని, కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా బియ్యంతో పాటు కందిపప్పు, నూనె, చింతపండు, రేషన్ డిపోల ద్వారా సరఫరా చేయాలని, సిపిఎం పార్టీ కోరుతుందని తెలిపారు. దీనిలో భాగంగా సిపిఎం మండల కార్యదర్శి దారపురెడ్డి క్రాంతికుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు, సిపిఎం నాయకులు సిరపురపు శ్రీనివాస్, కేదారి నాగులు ఒక ప్రకటన విడుదల చేశారు.

# నాల్గవ రోజు ప్రశాంతంగా ముగిసిన ఏపి ఈఏపిసెట్-2025

AP EAPCET 2025_22nd May 2025 Attendance Summary

| District | 22nd May S1 Alloted | 22nd May S1 Present | 22nd May S2 Alloted | 22nd May S2 Present | 22nd May Total Allotted | 22nd May Total Present | 22nd May Percentage |
|---|---|---|---|---|---|---|---|
| ANAKAPALLE | 94 | 90 | 94 | 90 | 188 | 180 | 95.74 |
| ANANTAPUR | 1664 | 1596 | 1665 | 1591 | 3329 | 3187 | 95.73 |
| ANNAMAYYA | 983 | 943 | 981 | 946 | 1964 | 1889 | 96.18 |
| BAPATLA | 341 | 329 | 342 | 333 | 683 | 662 | 96.93 |
| CHITTOOR | 618 | 581 | 618 | 587 | 1236 | 1168 | 94.50 |
| EAST GODAVARI | 150 | 140 | 849 | 830 | 998 | 970 | 97.19 |
| ELURU | 487 | 472 | 489 | 469 | 976 | 941 | 96.41 |
| GUNTUR | 2159 | 2078 | 2161 | 2088 | 4320 | 4166 | 96.44 |
| Hyderabad | 1565 | 996 | 865 | 548 | 2430 | 1544 | 63.54 |
| KAKINADA | 901 | 871 | 898 | 865 | 1799 | 1736 | 96.50 |
| KONASEEMA | 404 | 395 | 403 | 388 | 807 | 783 | 97.03 |
| KRISHNA | 504 | 483 | 507 | 491 | 1011 | 974 | 96.34 |
| KURNOOL | 1254 | 1191 | 1255 | 1198 | 2509 | 2389 | 95.22 |
| NANDYAL | 543 | 528 | 543 | 523 | 1086 | 1051 | 96.78 |
| NTR | 3870 | 3614 | 3920 | 3703 | 7790 | 7317 | 93.93 |
| PALNADU | 920 | 887 | 921 | 896 | 1841 | 1783 | 96.85 |
| PRAKASAM | 979 | 937 | 980 | 949 | 1959 | 1886 | 96.27 |
| SRI POTTI SRIRAMULU NELLORE | 891 | 856 | 892 | 859 | 1783 | 1715 | 96.19 |
| SRI SATHYA SAI | 102 | 97 | 99 | 97 | 201 | 194 | 96.52 |
| SRIKAKULAM | 941 | 909 | 942 | 904 | 1883 | 1813 | 96.28 |
| TIRUPATI | 1753 | 1658 | 1757 | 1677 | 3510 | 3335 | 95.01 |
| VISAKHAPATNAM | 3276 | 3142 | 3274 | 3131 | 6550 | 6273 | 95.77 |
| VIZIANAGARAM | 1112 | 1087 | 1115 | 1083 | 2227 | 2170 | 97.44 |
| WEST GODAVARI | 1178 | 1128 | 1178 | 1139 | 2356 | 2267 | 96.22 |
| YSR | 1314 | 1266 | 1315 | 1260 | 2629 | 2526 | 96.08 |
| Grand Total | 28003 | 26274 | 28062 | 26645 | 56065 | 52919 | 94.39 |

**కాకినాడ,మేజర్‌న్యూస్** : జెఎన్‌టియుకె కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్)-2025 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష నాల్గవ రోజు మే 22వ తేదీ గురువారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్‌లో ప్రశాంతంగా జరిగినట్లు ఏపి ఈఏపిసెట్ ఛైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి నాల్గవ రోజు గురువారం ఉదయం 28003 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 26274 మంది పరీక్షకు హాజరయ్యారని, 1729 మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు. మొత్తం 93.83 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే గురువారం మధ్యాహ్నం 28062 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 26645 మంది పరీక్షకు హాజరయ్యారని, 1417 మంది గైర్హాజరు కాగా మొత్తం 94.95 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 56065 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 52919 మంది పరీక్షకు హాజరయ్యారని, 3146 మంది గైర్హాజరు కాగా 94.39 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు.అలాగే కాకినాడ జిల్లాలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి నాల్గవ రోజు గురువారం ఉదయం 901 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 871 మంది పరీక్షకు హాజరయ్యారని, 30 మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు. మొత్తం 96.67 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు.అలాగే గురువారం మధ్యాహ్నం 898 మంది విద్యార్థులు హాజరుకావాల్సిఉండగా865మంది పరీక్షకు హాజరయ్యారని, 33 మంది గైర్హాజరు కాగా మొత్తం 96.32 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 1799 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 1736 మంది పరీక్షకు హాజరయ్యారని, 63 మంది గైర్హాజరు కాగా 96.50 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు.

# శ్రీ సత్య దేవుని దర్శించుకున్న హీరో సాయికుమార్ దంపతులు



**అన్నవరం, మేజర్ న్యూస్** : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్య నారాయణస్వామివారి దేవస్థానంకి సినీ హీరో సాయికుమార్ దంపతులు విచ్చేశారు. ముందుగా దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వాదం అందించుగా దేవస్థానం అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు.

# ఖరీఫ్ పంటలకు నీటి సరఫరా, ముంపు సమస్యలు లేకుండా సత్వర చర్యలు చేపట్టాలి

## – పట్టనాభివృద్ధి శాఖ మంత్రి డా.పొంగూరు నారాయణ

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** గత సంవత్సరం వరదల కారణంగా ఏలేరు వ్యవస్థలోని కాల్వలకు పడిన గండ్లు అన్నిటినీ వర్షాకాలం ప్రారంభానికి మందే పూడ్చి ఖరీఫ్ పంటలకు నీటి సరఫరా, ముంపు సమస్యలు లేకుండా సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్జార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్, పట్టనాభివృద్ధి శాఖ మంత్రి డా. పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో కాకినాడ జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరు నారాయణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన,జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎమ్మెల్సీ కర్రిపద్మశ్రీ,ఎమ్మెల్యేలు నిమ్మకాయల చిన రాజప్ప, పంతంనానాజీలతో కలిసి జిల్లా అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించి ఆదేశాలు జారీ చేసారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్సగిలికడపటిడిఆర్సీ సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన చర్యలను మంత్రికి వివరించారు.కమిటీ సూచించిన అంశాలలో 75శాతం పనులుపూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తిచేస్తామని కలెక్టర్ తెలియజేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల కనుగుణంగా జిల్లాలో పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి పథకం క్రింద జిల్లాలో 75వేల రూఫ్‌టాప్ యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా చేపట్టి ఇందులో 52 వేల యూనిట్లను ఎస్సి, ఎస్టీలబ్దిదారులకుఏర్పాటు చేయనున్నామని తెలిపారు.





అలాగే కిసాన్ డ్రోన్‌ల వల్ల రైతులకు, డ్రోన్ యజమానికి చేకూరే ఆర్థిక ప్రయోజనాలపై క్షేత్ర పరిశీలన చేసామని, డ్రోన్ల వినియోగం వల్ల రైతులకు ఖర్చులు, సమయం ఆదా అవుతుండగా,డ్రోన్ నిర్వాహకుడికి ఏడాదికి దాదాపు6.33లక్షలు ఆదాయం చేకూరుతోందని అధ్యయనంలో నిర్ధారణ అయిందని,వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ, నైపుణ్యాల శిక్షణ, ఉద్యోగ మేళాల నిర్వహణ ద్వారా జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు చేపట్టిన చర్యలను కలెక్టర్ వివరించారు.జిల్లాలో పట్టన, గ్రామీణ ఆవాసాల్లో వేసవి త్రాగునీటి ఎద్దడి నివారణకు చేపట్టిన చర్యలను కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, ఆర్డబ్ల్యూఎస్ఈఈ వివరించారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పచర్చలో పాల్గొంటూ గతేడాది వరదల వల్ల ఏలేరు వ్యవస్థలో పడిన గండ్లను వెంటనే పూడ్పించాలని, సామర్లకోట బైపాస్ రోడ్డు, ఏడిబి రోడ్డు విస్తరణ పనులను సత్వరం పూర్తి చేయాలని కోరారు.కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ అక్వా చెరువుల వర్థ్యజలాల వల్ల పంటపొలలాకు జరుగుతున్ననష్టాన్ని నివారించాలని కోరారు. పిఠాపురం నియోజకవర్గం నుండి హాజరైనమాజీఎమ్మెల్యే ఎస్విఎస్ఎన్‌వర్మ మాట్లాడుతూ మిల్లర్లు కుమ్మకై తక్కవు ధర చెల్లిస్తున్నందున నష్టపోతున్న రైతులనుఆదుకోవాలని కోరగా,అకాల వర్షాల నుండి ధాన్యాన్ని కాపాడుకునేం దుకు మరింత ఎక్కువ సంఖ్యలో టార్పాలిన్లు రైతులకు పంపిణీ చేయాలని జనసేన నియోజకవర్గ ఇన్జార్జి మర్రెడ్డి శ్రీనివాస్ కోరారు. అలాగే పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటొన్న హాస్టల్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కర్రి పద్మశీ కోరారు. జయలక్ష్మి మాక్ సొసైటీ, కిర్లంపూడి, ఏలేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో జరిగిన అక్రమాలపై సత్వర చర్యలు చేపట్టి నష్టపోయిన ముదుపరులను,రైతులను ఆదుకోవాలని ప్రజా ప్రతినిధులందరూ కోరారు.

సమావేశంలో కమిటీ అధ్యక్షులు ఇన్చార్జి మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ సభ్యులు చర్చించిన అంశాలపై సత్వర చర్యలు చేపట్టాలని అధికారులనుఆదేశించారు.ఏలేరుసాగునీటి వ్యవస్థలోని కాలువలకు గతేడాది వరదల సమయంలో పడిన గండ్లన్నిటినీ ఖరీఫ్ సాగు మొదలైయ్యేలోపు పూడ్చాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. పియం సూర్యఘర్ పథకం క్రింద టిడ్కో గృహాలలపైన కూడా సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్‌కో అధికారులను కోరారు.పటిష్టమైన వేసవి కార్యాచరణతో బోర్ల రిపోర్లు, నీటి రవాణా వంటి చర్యలతో ఏ ఆవాసంలో త్రాగునీటి ఎద్దడి కలుగకుండా చూడాలని ఆదేశించారు. రైతులకు మద్దతు ధర లభించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని, రైతులకు మరిన్ని టార్పాలిన్లు సబ్సిడిపై సరఫరా చేసేలా ప్రభుత్వాన్ని కోరతామన్నారు. గత ,పస్తుత సమావేశాలలో చర్చించిన అంశాలన్నిటిపై సత్వర చర్యలుచేపట్టాలనిమంత్రి అధికారులను ఆదేశించారు.

అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి డిఆర్సీ సమావేశంలో చర్చించిన అంశాలను వారికి వివరించారు. అలాగే ఎన్ని ఆర్ధిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని, జూన్ నెలలో తల్లికి వందనం, మహిళలకుఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 20 వేలు పెట్టుబడి సహాయం పథకాలను అమలు చేయనుందని తెలియజేశారు. గత ప్రభుత్వం మోపిన లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోస్తూనే ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేస్తోందని మంత్రి నారాయణ తెలిపారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఎఫ్ఓ రవీంద్రనాధరెడ్డి, డిఆర్ఓ జె.వెంకట్రావు, పాడా పిడి ఎ.చైత్రవర్షణి, వ్యవసాయ శాఖ జేడి విజయకుమార్, ట్రాన్స్కో ఎస్ఈ ప్రసాద్, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జీ తెలుగు అప్సర అవార్డ్స్, 20 సంవత్సరాల వేడుక..

## –ఈ శనివారం సాయంత్రం 5:30 గంటలకు

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రారంభించిన రోజు నుంచీ ప్రతిభావంతులైన కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు, చిత్రబృందం అచంచలమైన అంకితభావంతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొడుతూ తిరుగులేని ఛానల్గా ఎదిగింది జీ తెలుగు. మే 18, 2025కి విజయవంతంగా ఇరవై సంవత్సరాల మైలురాయిని చేరుకున్న సందర్భంగా వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు ప్రతిష్ఠాత్మక జీ తెలుగు అప్సర అవార్డులను ప్రదానం చేసింది. వెండితెర, బుల్లితెర తారల సందడితో వైభవంగా జరిగిన జీ తెలుగు అప్సర అవార్డ్స్ ఈ శనివారం, మే 24, 2025 సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారం కానుంది. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, రవి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమంలో డ్రామా జూనియర్స్ పిల్లలు చిరంజీవి, బాలకృష్ణ గెటప్‌లో వేదికపైకి వచ్చి ప్రముఖనటిరోజాకుఅవార్డు అందించారు. జయప్రద, ఐశ్వర్య రాజేష్, అనిల్ రావిపూడితో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమాలోని సీన్ని రీక్రియేట్ చేశారు. అమల అక్కినేని రవి, రోజాతో కలిసి డాన్స్ చేయడమే కాకుండా, జంతు సంరక్షణ, నాగార్జున, నాగచైతన్య, అఖిల్ గురించి పలు విషయాలు పంచుకున్నారు. జయసుధకు అభిమానులు ఆటోగ్రాఫ్‌లతో అలంకరించిన చీరను బహుమతిగా ఇచ్చారు. రమ్యకృష్ణ నటించిన ప్రముఖ పాత్రలతో ఓ చక్కని ప్రదర్శన ఇచ్చారు. మంచు లక్ష్మీ తన డాన్స్తో అలరించగా, కోర్ట్ సినిమా ఫేమ్ శ్రీదేవి తన తల్లి గురించి పంచుకున్న విషయాలు అందరినీ కంటతడి పెట్టించాయి. రవి, సుధీర్ కలిసి డైరెక్టర్ సుకుమార్‌ను పలు సరదా ప్రశ్నలతో ఆటపట్టించారు. వ్యాపారం లో విజయవంతంగా రాణిస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్న మార్గదర్శి చిట్ ఫండ్స్ ఎండీ శైలజా కిరణ్ ప్రతిష్టాత్మక మహిళా మార్గదర్శి అవార్డు అందుకున్నారు.హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ తన తండ్రి ఏఐ చిత్రాన్ని చూసి భావోద్వేగానికి లోనయ్యారు. సమంత 15 ఏళ్ల సినీ ప్రయాణాన్ని అద్భుతమైన ప్రదర్శన, కేక్ కట్టింగ్‌తో




ఈ వేదికపై ఘనంగా జరుపుకున్నారు. 114 ఏళ్ల పద్మశ్రీ తిమ్మక్క ఎనభై సంవత్సరాల్లో 8000 చెట్లు నాటినందుకుగానూ ఈ వేదికపై సన్మానించారు. జీ తెలుగు తారలు చేసి నవదుర్గ ప్రదర్శన అద్భుతంగా ఆకట్టుకుంది. మోనికా రెబా, హెబా పటేల్, శ్రీదేవి, రోషన్ నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఘనంగా జరిగిన ఈ వేడుకలో టాలీవుడ్ ప్రముఖులైన సంయుక్త మీనన్, మీనాక్షి చౌదరి, మురళీ మోహన్, అన్నపూర్ణ, స్వప్న దత్, ప్రియాంక దత్, జీవిత రాజశేఖర్, శివాని రాజశేఖర్, సుమ కనకాల, కోన వెంకట్, నిహారిక కొణిదెల, అనసూయ, డైరెక్టర్ నందిని రెడ్డి, రజిత, ప్రగతితో పాటు మరికొందరు నటీనటులు పాల్గొని సందడి చేశారు. హృదయాలను హత్తుకునే క్షణాలతో ఈ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. డాన్స్ ప్రదర్శనలు,అవార్డ్స్అందుకున్న అనంతరం పలువురు ప్రముఖుల భావోద్వేగభరిత ప్రసంగాలుప్రేక్షకుల మనస్సులను గెలుచుకుంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఆయకట్ట ద్వారా గిరిజన రైతులకు సాగునీరు

## – సిరిగిందలపాడు ఆనకట్ట జిల్లా కలెక్టర్ పరిశీలన

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం మండలంలోని సిరిగిందలపాడు ఆయకట్ట ద్వారా గిరిజన రైతులకు సాగునీరు అందించేందుకు పూడికతీత, ఆనకట్ట మరమ్మత్తులకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఏ.ఎస్.దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



రంపచోడవరం పంచాయతీ పరిధిలోని సిరిగిందలపాడు ఆయకట్టు ద్వారా సుమారు 450 ఎకరాలకు పందిరి మామిడి, జాగరంపల్లి గ్రామాల గిరిజన రైతులకు సాగునీటి కోసం ఏర్పాటుచేసిన సిరిగిందలపాడు ఆయకట్టు మరమ్మత్తుల కోసం రంపచోడవరం ఎంపీపీ బంధం శ్రీదేవి, గిరిజన రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పందించి సిరిగిందలపాడు ఆనకట్టను గురువారం పరిశీలించడం జరిగింది. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌తో పాటు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, డీఎఫ్ఓ రవీంద్ర దామ సిరిగిందలపాడు ఆనకట్ట పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం పంచాయతీ పరిధిలోని సిరిగిందలపాడు ఆయకట్టు ద్వారా గిరిజన రైతులకు సాగునీరు అందించే విధంగా పూడికతీతకు, అదేవిధంగా ఆనకట్ట మరమ్మతులకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలన్నారు. ఈ ఆయకట్టు ద్వారా ఎన్ని గ్రామాల గిరిజన రైతులు వ్యవసాయం చేస్తున్నది, అదేవిధంగా ఎన్ని ఎకరాలకు ఈ ఆయకట్టు ద్వారా సాగునీరు అందుతున్నది వివరాలు కలెక్టర్ తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట రంపచోడవరం ఎంపీపీ బంధం శ్రీదేవి, సర్పంచ్ మంగా బొజ్జయ్య, తాసిల్దార్ పి.రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, సుబ్బయ్య, ఎంపీడీవో యస్. శ్రీనివాసరావు దొర, ఉపాధి హామీ పథకం ఎపిడి బి.సత్యనారాయణ, ఏఈ సాయి చందు, ఆర్ఐ నిర్మల, సిడిపిఓ సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.